# పాఠం 6

# భక్తి వర్సెస్ బలి

## (హోషేయ 6)

హోషేయ ప్రవక్త నాశనాన్ని ప్రకటించిన ప్రవక్త అయినా, ఇశ్రాయేలు నాశనమవుతుందని పదే పదే చెప్పినా వారు తిరిగి పశ్చాత్తాపపడితే దేశమునకు నిరీక్షణ ఉందని ప్రకటించాడు. 6వ అధ్యాయాన్ని ఆరంభిస్తూనే "యెహోవా యొద్దకు మరులుదుము రండి" అని ఆరంభిస్తున్నాడు.

### పశ్చాత్తాపపడేందుకు పిలుపు
### (6:1-3)

> 1మనము యెహోవాయొద్దకు మరలుదము రండి, ఆయన మనలను చీల్చివేసెను, ఆయనే మనలను స్వస్థపరచును, ఆయన మనలను కొట్టెను, ఆయనే మనలను బాగుచేయును.
> 2రెండు దినములైన తరువాత ఆయన మనలను బ్రదికించును, మనము ఆయన సముఖమందు బ్రదుకునట్లు మూడవ దినమున ఆయన మనలను స్థిరపరచును.
> 3యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొందుము రండి; యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొనుటకు ఆయనను అనుసరించుదము రండి. ఉదయము తప్పక వచ్చురీతిని ఆయన ఉదయించును; వర్షము వలె ఆయన మన యొద్దకు వచ్చును; భూమిని తడుపునట్టి తొలకరి వర్షము కడవరి వర్షమువలె ఆయన మన యొద్దకు వచ్చును.

హోషేయ దేవుని పక్షాన ఇశ్రాయేలు ప్రజలతో మాట్లాడుతూ దేవుని మాటను ప్రకటిస్తున్నాడు. ఈ వాక్య భాగంలో హోషేయ తనను కూడ కలుపుకుని మాట్లాడుతున్నాడు. తననూ దేశంలో ఒక భాగంగా చూస్తున్నాడు. తన చుట్టనున్న ప్రజలను కలుపుకుని "రండి, మనం దేవుని వైపు తిరుగుదాము" అని చెప్తున్నాడు. తాను ఎవరికైయితే ప్రకటిస్తున్నాడో వారితో తనను కలుపుకుని చెప్పడం అనేది మంచి అలంకార ప్రయోగం.

ఈ వాక్యంలో దేవుడు ఎలా ఆశీర్వదించనున్నాడో హోషేయ చెప్తున్నాడు: (1) వారు దేవుని చేత "చీల్చి" వేయబడినను, దేవుడు వారిని "స్వస్థ"పరుస్తాడు (6:1). (2) ఒక రకంగా వారు చనిపోయి యున్నను, రెండు, మూడు దినముల తరువాత ఆయన వారిని బ్రదికిస్తాడు (6:2).[1] (3) ఆయన వారిని విడిచిపెట్టినా కాని[2] వర్షమువలె ఆయన తిరిగి వస్తాడు. అందుకని, "దేవుని గూర్చిన" జ్ఞానము సంపాదించుకొందము – పశ్చాత్తాపపడి ఆయన వైపు తిరగడం ద్వారా ఆయనతో సహవసాన్ని పునరుద్ధరించుకొందము అని తనతోటి ఇశ్రాయేలీయులను హోషేయ కోరుతున్నాడు.[3]

ఈ వాక్యం యొక్క అర్థాన్ని ఈ వ్యాఖ్యానం స్పష్టంగా చెప్తున్నా, వ్యాఖ్యాతలందరూ దీన్ని అంగీకరించడంలేదు. వారి ప్రకారం ఈ వాక్యం హోషేయ యొక్క ఇతర వాక్యాలకు భిన్నంగా ఉంది ఈ మాటలు నిజాయితీగా నుందని మరో ఇశ్రాయేలు నాయకుడి మాటలు అయి ఉండవచ్చని వారి అభిప్రాయం.[4] NASB ఈ మాటలను ప్రత్యేకంగా అనగా హోషేయ

యొక్క ఇతర మాటలకు భిన్నంగా కొటేషన్ మార్కులతో ఉంచింది. ఇది సరైనదే కావచ్చు కానీ వాక్యమునకు ఇది అవసరం లేదు. ఇంగ్లీషు అనువాదంలో నున్న ఈ గుర్తులు హెబ్రీ గ్రంథంలో ఉండవు.

## తీర్పు ప్రకటన (6:4–6)

> [4]ఎఫ్రాయిమూ, నిన్ను నేనేమిచేతును? యూదా, నిన్ను నేనేమిచేతును? తెల్లవారగానే కనబడు మేఘము ఎగిరిపోవునట్లును, ప్రాతఃకాలమున పడు మంచు ఆరిపోవునట్లును మీ భక్తి నిలువక పోవును. [5]కాబట్టి నేను చేసిన తీర్పులు వెలుగు వలె ప్రకాశించునట్లు ప్రవక్తల చేత నేను వారిని కొట్టి బద్దలు చేసియున్నాను, నా నోటిమాటల చేత వారిని వధించి యున్నాను; [6]నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను, దహనబలులకంటే దేవుని గూర్చిన జ్ఞానము నాకిష్టమైనది.

తనను తాను దేవుని నోరుగా హోషేయ ఇక్కడ మారుతున్నాడు. తిరిగి రమ్మని అతడిచ్చిన పిలుపుకు, పశ్చాత్తాప పడేందుకు దేవుడిచ్చిన అవకాశాన్ని తోసిపుచ్చిన ప్రజలు దేవున్ని నమ్మకంగా సేవించేందుకు నిరాకరించారు. ఎఫ్రాయిము, యూదా విషయంలో దేవుడు ఏం చేయాలన్న ఆలోచనకు వచ్చాడు. దేవుడు వారిని పిలుస్తున్న తీరు (ఇంగ్లీషులో “ఓ ఎఫ్రాయిము,” “ఓ యూదా,” అని ఉంది) వారి పట్ల దేవుని ప్రేమను చూపిస్తుంది (6:4). ఈ రెండు వాక్యాలను బట్టి దేవుడు తన ప్రజల పట్ల శ్రద్దవహిస్తాడని వారు నశించడం, ఆయనకు ఇష్టం లేదని అర్థం అవుతుంది అయితే వారు ఆయన పట్ల నమ్మకంగా భక్తితో ఉండలేకపోయారని ఆయన చెప్తున్నారు.[5] వారు మరలా మరలా దాసులుగానే ఉన్నారు. వారి భక్తి, విశ్వాసం తెల్లవారగానే కనబడు మేఘము ఎగిరిపోవునట్లును, ప్రాతఃకాలమున పడు మంచు ఆరిపోవునట్లును ఉంది. వారి విశ్వాస హీనత వారి మీదకు దేవుని తీర్పును తెస్తూ ఉంది. ఆయన ప్రవక్తల చేత వారిని “కొట్టి బద్దలు” చేసియున్నాడు. తన నోటి వాక్కు చేత “వారిని వధించియున్నాడు,” ప్రవక్తలు నాశనాన్ని ప్రకటించినప్పుడు వారి మాట ఎంతో నిశ్చయం. నాశన కార్యం అనేది ఎంతో నిశ్చయం. దేవుని తీర్పులు “వెలుగు వలె ప్రకాశించుతాయి”; సూర్యున్ని ప్రకాశింపకుండా ఎలాగయితే ఆపలేమో, అలాగే దేవుని తీర్పులు రాకుండగా ఆపలేము (6:5).

దేవుని ప్రజలు అస్థిరులు మాత్రమేగాక, వారి ప్రాధాన్యతలూ మారిపోయాయి. వారు బలలు అర్పిస్తున్నంత కాలం తాము దేవునికి ఇష్టకరంగానే ఉన్నామని వారనుకుంటున్నారని 6వ వచనం చెప్తుంది. అయితే “దహన బలులు” కంటెను భక్తి (*chesed*, “నిబంధనా భక్తి”) మరియు దేవుని గూర్చిన జ్ఞానము ఎంతో అవసరం అని దేవుడు చెప్తున్నాడు (6:6). వారి ఆచారాలను దేవుడు అభ్యంతర పరచడాన్ని పాల్. టి. బట్లర్ ఇలా చెప్తున్నాడు:

> దేవుడు వ్యతిరేకిస్తున్నది ఏమంటే … బలలు అర్పించబడు విధానంలోని విశ్వాసహీనత, హృదయ పూర్వకంగా చేయక పోవడం వంటి వాటిని బలులు అర్పిస్తున్న వారు దేవుని యందు తమకు గల విశ్వాసాన్ని బట్టి కాదు వారి హృదయాల్లో దేవుని పట్ల ప్రేమ లేదు. వారి అర్పణలు దేవుని హృదయానికి భారంగా, ఆయాసాన్ని కలిగించేవిగా ఉన్నాయి. వారి ప్రేమ, విశ్వాసంతో కూడిన బలులను దేవుడు కోరుకుంటున్నాడు, అది లేకుండా వారు చేస్తున్నది వ్యర్థం, అప్రధానం (చూడండి 1 సమూయేలు 15:22; యెషయా 11:1–17;

మీకా 6:8; కీర్తనలు 50:8ff; కీర్తనలు 51:15-17, మొ.).[6]

మార్విన్. ఏ. స్వీనే ఇలా చెప్తున్నాడు, "దేవునితో సన్నిహిత సంబంధం, భక్తి సహవాసం" లేకుండగా అర్పించే అర్పణలు అర్థరహితమైనది అని "YHWH అను వాక్యం స్పష్టం చేస్తుంది."[7]

దేవుడు తిరస్కరించిన ఇశ్రాయేలు యొక్క బలులు వారు అర్పించదగిన విధానంలో లేవు లేదా అర్పణలు తీసుకు వచ్చిన వారి వైఖరి ఎంతో దుర్మార్గంగా ఉండింది. వారిలో "భక్తి లేకపోవడం" మరియు "దేవుని జ్ఞానాన్ని తిరస్కరించడం" (హోషేయ సందేశ ప్రకారం)లో ఇతరులతో సంబంధాల నిమిత్తం ధర్మశాస్త్రం చెప్తున్న విషయాలనూ అతిక్రమించారు. ఒక దేశంగా, ఇశ్రాయేలు తమవలె తమ పొరుగువారిని ప్రేమించలేదు. దేవుని గూర్చిన జ్ఞానం అనేది ఇతరులతో వ్యవహరించేటప్పుడు దేవుని ఆజ్ఞలను అనుసరించడం అనే విషయంతో సంబంధించి యుంటుంది (చూడండి హోషేయ 4), దేవుని పిల్లలు ఇతరులతో సరిగా వ్యవహరించక పోవడం ద్వారా దేవుని గూర్చిన "జ్ఞానం" తమకు లేదని తెలియపరస్తుంటారు. హోషేయ 6:6 వాక్య భాగం ఇశ్రాయేలీయులు అర్పించు బలులలో ప్రేమ లేదనే గాకుండా ఇశ్రాయేలీయుల జీవన విధానంలోనూ ప్రేమ లేదన్న విషయాన్ని గురించి చెప్తుందన్న విషయం యేసు ప్రభువు యొక్క మాటల్లో స్పష్టమవుతుంది. ప్రజల గురించి కంటే ఎక్కువగా ధర్మశాస్త్రపు నియమాల గురించే ఎక్కువగా యోచించే వారి గురించి విమర్శిస్తూ ప్రభువు ఈ వాక్యాన్ని ఉపయోగించారు (మత్తయి 9:13; 12:7).[8]

ఈ వచనం విషయంలో మరో విషయాన్ని కూడా చెప్పాలి: పాత నిబంధనలో బలులు అప్రధానమైనవి అని చెప్పేందుకు ఈ వాక్యాన్ని ఆధారంగా చెప్పకూడదు. మోషే ధర్మశాస్త్రంలో బలులు అవసరం అని దేవుడు చెప్పాడు. వాటి విషయంలో నియమాలను అతిక్రమించిన వారు ఆయన విమర్శకు లోనుకావాల్సియుంది. అయితే బలులను అర్పించడం లేదా అర్పించే సమయంలో ఒక వ్యక్తి యొక్క వైఖరి అనేది అతడు తన తోటి వారితో ఎలా ఉంటున్నాడు అన్న విషయమంత ప్రధానమైనవి కాకపోయినా, ఇవి ఇంకనూ ప్రధానమైనవే!

## ప్రజల దోషముల వివరణ
## (6:7-10)

[7]ఆదాము నిబంధన మీరినట్లు వారు నాయెడల విశ్వాసఘాతకులై నా నిబంధనను మీరియున్నారు. [8]గిలాదు పాపాత్ముల పట్టణమాయెను, అందులో నరహంతకుల అడుగుజాడలు కనబడుచున్నవి. [9]బందిపోటుదొంగలు పొంచియుండునట్లు యాజకులు పొంచియుండి షెకెము మార్గములో నరహత్య చేసెదరు; వారు ఘోరమైన కాముకత్వము జరిగించు వారై యున్నారు, [10]ఇశ్రాయేలు వారిలో ఘోరమైన సంగతి ఒకటి నాకు కనబడెను, ఎఫ్రాయిమీయులు వ్యభిచార క్రియలు అభ్యాసము చేసెదరు, ఇశ్రాయేలు వారు తమ్మును అపవిత్ర పరచు కొనెదరు.

"బలులు," "దహన బలుల" కంటే "భక్తి," "దేవుని గూర్చిన జ్ఞానం" నాకిష్టము అని దేవుడు చెప్పిన తరువాత (6:6), ఇశ్రాయేలీయులు దేవుని ధర్మశాస్త్రాన్ని అనుసరిస్తూనే ఏం చేస్తున్నారన్న విషయాన్ని ఆయన చెప్తున్నాడు. "ఆదాము నిబంధన మీరినట్లు" వారు కూడా

"విశ్వాసఘాతకులై" పాపం జరిగించారు (6:7). ఏ విధంగా వారు ఆ పాపం చేశారు? ఉత్తర రాజ్యంలోని గిలాదు[9] దానికి ఉదాహరణను ఇస్తుంది: వీరు తోటి వారి యెడల జరిగించిన దుర్మార్గాన్ని ఇక్కడి దారులు చెప్తున్నాయి, అందులో వారి "రక్తపు అడుగుజాడలున్నాయి" (6:8). యాజకులే "షెకెము దారిలో పొంచియుండి నరహత్యలు చేస్తున్నారు." ఎవరికయితే పరిచర్య చేయాలో ఆ ప్రజలను అడ్డం పెట్టుకున్న యాజకుల గురించి అలంకార రూపంలో ఇది చెప్పబడింది (6:9).

రక్తం చిందించడం, యాజకులు హత్యచేయడం వంటి వాటితో పాటు ఇశ్రాయేలు "ఘోరమైన" పాపం చేసింది. అది "ఘోరమైన కాముకత్వము" ఇక్కడ "కాముకత్వము" అనేది ఇతర వాక్య భాషల్లో హోషేయ చెప్పిన ఇశ్రాయేలు యొక్క వ్యభిచార పాపం, దేవుని యందలి విశ్వాసంతో ఉండాల్సింది బదులు అన్యదేవతల వెంట వెళ్ళి ఇశ్రాయేలీయులు ఆత్మీయ వ్యభిచారం చేసి తమ్ముతాము అపవిత్రపర్చుకున్నారు (6:10).

### నిరీక్షణా ఆశ (6:11)

> 11చెరలోనికి వెళ్లిన నా ప్రజలను నేను తిరిగి రప్పించినప్పుడు ఓ యూదా, అతడు నీకు కోత కాలము నిర్ణయించును.

ఇక్కడ ప్రవచనం యూదాకు ఒక మాటతో ముగుస్తుంది. ఉత్తర రాజ్యం వలె ఉండ కూడదని యూదా హెచ్చరించబడింది (4:15), కానీ ఇశ్రాయేలు నాశనమునకు కారణమైన అదే పాపాలను యూదా చేసిందని ప్రవక్త ఆరోపిస్తున్నారు (5:5). కాబట్టి యూదాకు కూడా ఇశ్రాయేలునకు పట్టిన గతే పడుతుంది. "దేవుడు పక్షపాతి కాదు" (అపొస్తులల కార్యము 10:34; KJV), కాబట్టి యూదా కూడా నాశనం అవుతుంది. యూదాకు నిర్ణయింపబడిన "కోతకాలము" తీర్పుదినము. ఇశ్రాయేలు వలె యూదా కూడా తన పాపాలను బట్టి శిక్షించబడాలి.[10]

వాక్యంలోని మాట "చెరలోనికి వెళ్లిన నా ప్రజలను నేను తిరిగి రప్పించినప్పుడు" అన్నది 7వ అధ్యాయం[11] ప్రారంభపు మాటలకు సరిగ్గా పోలియుంటుంది. రెండు రాజ్యాలు నాశనం అయిన తరువాత దేవుడు "తన ప్రజలను తిరిగి రప్పిస్తాడు" (6:11).

## అన్వయింపు
## హోషేయ 6

### ఉదయపు మేఘం వంటి భక్తి (6:4)

ఎఫ్రాయిము మరియు యూదా వారి భక్తి "తెల్లవారగానే కనబడు మేఘము ఎగిరిపోవునట్లు ప్రాతఃకాలమున పడు మంచు ఆరిపోవునట్లుగా" ఉంది (6:4; చూడండి 13:3). ఇంకా చెప్పాలంటే, అది నిలవదు అనగా ఇశ్రాయేలు మొదట్లో దేవునితో కలిగియున్న సంబంధం ఎక్కువ కాలం నిలవ లేదని ప్రవక్త చెప్తుండవచ్చు, ఇశ్రాయేలీయులు ఉదయమున దేవుని యెడల భక్తిని చూపించి వెనువెంటనే ఆయనకు వ్యతిరేకంగా పాపం చేయడం ద్వారా తమ భక్తిని నిర్వీర్యం చేస్తున్నారు, ఇశ్రాయేలీయులు ఉదయాన్నే లేచి, "ప్రభువా, నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఈ దినమంతయు నేను నీతో కూడా ఉంటాను" అని

చెప్పి మంచు కరిగిపోయినట్లుగా ఆయనకు అవిధేయులై యుండడం వంటిది ఇది. ఈ అస్థిరత్వమునకు ప్రతిఫలంగా, ఇశ్రాయేలు నాశనమైంది. ఉదయపు మేఘం వెంటి భక్తి దేవుని సంతోషపెట్టదు.

మనలో ఎంత మంది "ఉదయపు మేఘము" ఇశ్రాయేలీయుల వలె ఉన్నాము? మనం విశ్వాసులమైనప్పుడు దేవుని కొరకు మండే హృదయంతో ఉంటాము, అప్పుడు అతి "భక్తితో ఉంటాము"; తర్వాత మన మంట తగ్గిపోయి నులివెచ్చని స్థితిలోకి వెళ్లిపోతాము, మనం ఆయన్ను ఆరాధించినప్పుడు ఎంతో భక్తిని చూపిస్తాము కానీ సంఘం నుండి బయటకు రాగానే పాప జీవితంలోకి వెళ్లిపోతాము. మనమలా చేస్తుంటే దేవున్ని సంతోషపెట్టలేము. ఆయనకు "ఉదయపు మేఘం వంటి భక్తి" లేదా కొంతసేపు ఉండే భక్తి అవసరం లేదు. అలాకాక మనం జీవితాంతం వరకు నమ్మకంగా ఉండే స్థిరత్వం ఆయన కోరుతున్నాడు (ప్రకటన 2:10).

### విశ్వాసఘాత కానికి ప్రతిఫలం
### (6:5)

ఇశ్రాయేలు యొక్క స్వల్పకాలం భక్తిని బట్టి "ప్రవక్తల చేత నేను వారిని కొట్టి బద్దలు చేసియున్నాను" మరియు "నా నోటి మాటల చేత వారిని వధించియున్నాను" (6:5) అని దేవుడు అంటున్నాడు. ఇక్కడ "ప్రవక్తలు" అనే మాట దేవుని "నోరు" యొక్క పర్యాయపదంగా ఉంది. అంటే ప్రవక్తల నాశనకర హెచ్చరికలు అప్పటికే పాపం చేసిన వారిని "బద్దలు" చేసియున్నాయి. దేవుని వాక్యం ఎంతో శక్తి గలది కాబట్టి ఆయన చేస్తానని చెప్పిన విషయాలు ఎంతో మంచివి.

ప్రవక్తల మాటల శక్తిని ఇశ్రాయేలు ఎలా నమ్ముతుందన్న విషయాన్ని ఈ వాక్యం చెప్తుంది. నిజానికి పురాతన ఇశ్రాయేలులో ప్రవక్తగా ఉండడం అనేది ఎంతో ప్రమాదకర విషయం: ప్రజల పాపాల విషయమై ఏదైనా విపత్తు రానుందని ఒక ప్రవక్త ప్రకటిస్తే, అది జరిగినప్పుడు ప్రజలు దానికి ఆ ప్రవక్తనే బాధ్యుడ్ని చేసేవారు, ప్రవక్త మాట ఎంతో శక్తివంతమైనది (ప్రపంచ ఉనికిని తీసుకు వచ్చిన దేవుని మాట వంటి శక్తి గలదే).

మనం ఎంతో బాగా నేర్చుకున్నామని మనం అనుకోవచ్చు. ప్రవక్త యొక్క వ్యతిరేక సందేశాన్ని బట్టి మనం ప్రవక్తను నిందింపకూడదని మనకు తెలుసు. కానీ ప్రజలు ఈ నాటికే బోధకుడు చెప్పే రాబోవు నాశనం గురించి – వారు నమ్మినా, నమ్మకున్నా బోధకుని మీద ఆగ్రహంతో ఉంటారు. మన ఆత్మీయ వైఫల్యాల గురించి ఒకరు మనలను విమర్శించినప్పుడు మనం నొచ్చుకుంటాము; మనం బోధకుని మాటలకు "వధింపబడుతుంటాము."

కథలోని నీతి మూడు రకాలుగా కనబడుతుంది: (1) ఇతరులు చెప్తున్న దాన్ని మనం నమ్మకుంటే, వారి తీర్పు, విమర్శ పట్ల మనం నొచ్చుకోకూడదు. (2) మనం బోధకుని మాటల ద్వారా వధింపబడితే, మనం చేయాల్సిన పని ఏమంటే, వాటిని బట్టి మనల్ను మనం పరీక్షించుకోవాలి. (అ) అలాగే బోధకుడు దేవుని వాక్యాన్ని సరిగా వ్యాఖ్యానించాడా, లేదా యని చూడాలి. (ఆ) చెప్పబడిన పాపం విషయమై మనం దోషులుగా ఉన్నామా లేదా అని చూడాలి. ఒకవేళ పాఠం మనకు అన్వయించబడుతుంటే, అనగా మన స్థితిపై భోధకుడు చెప్తుంటే, మన పాపముల విషయమై మనం ఏదో ఒకటి చేయలి. ఇలాగే ఇశ్రాయేలీయులు

హోషేయ (ఇతర ప్రవక్తలు) విషయంలోనూ ప్రతిస్పందించాల్సి యుంది. (3) మనం మాటల శక్తిని మనం గుర్తుంచుకోవాలి (చూడండి మత్తయి 12:37). అప్పటి ప్రజలను ఆ మాటలు "వధిస్తుంటే," ఇప్పటికే అవి అంత శక్తి కలిగియుంటాయి. కాబట్టి, ఇతరులకు నొప్పించే విధంగా మాటలను మానుకోవాలి. అదే సమయంలో దేవుని శక్తి గల మాటలనుపయోగించి మనం గొప్ప ఫలితాలను సాధిద్దాము (చూడండి రోమీయులకు 1:16).

---

సూచనలు

[1]"లేఖనముల ప్రకారం క్రీస్తు మూడవ దినమున లేపబడెను" అని పౌలు వ్రాస్తున్నప్పుడు (1 కొరింథీయులకు 15:4) అతని మనసులో ఈ వాక్యమే ఉండియుంటుంది (హోషేయ 6:2). [2]"ఆయన వారికి తన్ను మరుగు చేసికొనెను" అని 5:6లో చదువుతున్నాం. [3]"6వ అధ్యాయం పశ్చాత్తాపమునకై పిలుపు" అని Jack P. Lewis వ్రాస్తున్నాడు. (Jack P. Lewis, *The Minor Prophets* [Grand Rapids, Mich.: Baker Book House, 1966], 30.) [4]ఉదాహరణకు John T. Willis ఈ దృక్పథాన్ని తీసుకొని 6:1–3 విషయమై ఇలా చెప్తున్నాడు, "మారుమనస్సు" (John T. Willis, *My Servants the Prophets,* vol. 1, The Way of Life Series [Abilene, Tex.: Biblical Research Press, 1971], 76-77). ఈ మాటలు హోషేయ యొక్క మాటలను ఖండిస్తూ ఇతర యాజకులు పలికిన మాటలుగా డేవిడ్ అలన్ హబ్బర్డ్ చెప్తున్నాడు. ఇవి యథార్థంగా చెప్పినవే అయినా వారు తమ తప్పును గుర్తించలేదు. ఈ యాజకులు ప్రజలతో మాట్లాడుతూ "తమ బాధలను ఎదుర్కొంటున్నారే గాని ... తమ అవిధేయతను కాదు" (David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary,* Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989], 125). A. A. Macintosh రెండు సాధ్యాతలను ఇస్తున్నాడు: (1) 6:1–3లోని మాటలు హోషేయకు చెందినవే. "తన ప్రజలలోని యథార్థ పశ్చాత్తాపం" యొక్క వివరణ ఇది. ఈ మాటలు "తనలో తాను చెప్పుకున్నవిగా" ఉన్నాయి; (2) ఈ మాటలు "ప్రజల తరుపున యాజకులు చెప్పినవి." కానీ దీనికంటే "ముందటిదే ఎక్కువ సాధ్యత గలది" అని చెప్తున్నాడు. (A. A. Macintosh, *A Critical and Exegetical Commentary on Hosea,* International Critical Commentary [Edinburgh: T & T Clark, 1997], 216-18.) [5]"భక్తి" అనేది (*chesed*) హెబ్రీ పదం నుండి వచ్చింది, "హెబ్రీ భాషలో భక్తి లేదా ఇరువర్గాల మధ్య ఒప్పందం విషయంలో నమ్మకాని తెలియజేసేందుకు, నిబంధన విషయంలోనైతే ఇశ్రాయేలు మరియు యెహోవా దేవుని మధ్య నిబంధనా భక్తి" విషయంలో వాడుతారు. (Marvin A. Sweeney, *The Twelve Prophets*, vol. 1, *Hosea, Joel, Amos, Obadiah, Jonah* [Collegeville, Minn.: Liturgical Press, 2000], 72.) [6]Paul T. Butler, *The Minor Prophets: The Prophets of the Decline-Obadiah, Joel, Jonah, Amos, Hosea*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1968), 495-96. Allen R. Guenther ఇలా వ్రాస్తున్నాడు, "చుట్టుప్రక్కలనున్న అన్య మతాలు బలులు ఇతర ఆచారాల గురించి గట్టిగా చెప్తున్నాయి. అయితే ఇశ్రాయేలీయులు తమ ఆచారలు, జీవన విధానంలో భిన్నంగా ఉండాలని యూదా మతం చెప్తుంది ... బలులు ఖచ్చితంగా ప్రేమ, భక్తిని చూపించలేవు. హోషేయ, ఆమోసు, యెషయా, మీకా వంటి ప్రవక్తలందరూ ఒక స్వరంలో చెప్తున్నారు (ఆమోసు 5:4–15, 21–27; యెషయా 1:10–20; మీకా 6:6–8), ఈ స్వరం ఇదివరకటి ప్రవక్తల స్వరాలను ప్రతిధ్వనిస్తున్నాయి (1 సమూయేలు 15:22–23): *బలి అర్పించుట కంటే మాట వినుట శ్రేష్టము*" ఇదేవిధమైన విషయం ఇక్కడా చెప్పిబడింది. (Allen R. Guenther, *Hosea, Amos,* Believers Church Bible Commentary [Scottdale, Pa.: Herald Press, 1998], 131.) Leon J. Wood "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7, *Daniel-Minor Prophets*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985), 195లో ఇదే విధమైన విషయం ఇక్కడా చెప్పిబడింది. [7]Sweeney, 73. Homer Hailey ఇలా వ్రాస్తున్నాడు, "దేవుడు కోరుకునేది బలి కాదు కాని ఆయనయందలి సంపూర్ణ వినయ విశ్వాసాలు మరియు తోటివారియెడల అటువంటి వైఖరినే" (Homer Hailey, *A Commentary on the Minor Prophets* [Grand Rapids, Mich.: Baker Book House, 1972], 156). [8]ప్రజలు బలులు అర్పించినప్పుడు ఇశ్రాయేలు "నిబంధనా భక్తిని" అతిక్రమించింది. ఎందుకంటే వారు అన్య దేవతారాధనలోనూ ఉన్నారు. పురాతన కాలంలో ఇశ్రాయేలు యొక్క ప్రధాన వైఖరి ఏమంటే, దేవుని ఉనికిని తోసిపుచ్చడం కాదుగాని దేవున్ని ఇతర దేవతల వాడుగా ఆరాధించడం. [9]"దాన్ని స్వభావాన్ని బట్టి ప్రవక్త దాన్ని ప్రత్యేక నగరంగా పిలుస్తున్నాడు" (Hailey, 157). "గిలాదు అనే పేరు యొర్దాను ఉత్తర ప్రాంత భాగమునకు" (ఆదికాండము 31:47, 48; న్యాయాధిపతులు 10:17) అన్వయిస్తునప్పట్టికి Leon Wood ప్రకారం, "గిలాదు" అనేది "ఉత్తర

యోర్దాను సరిహద్దున ఉన్నా ఒక ప్రత్యేక నగరం ఉండియుండవచ్చు దుష్టత్వాన్ని దృష్టిలో ఉంచుకుని ఆప్రాంతానంతటిని ఒక ప్రత్యేక నగరంగా ప్రవక్త చెప్పియుండవచ్చు" (Wood, 195). [10]అలెన్ గునెందర్ ఇలా వ్రాస్తున్నాడు, "గిలాదు యొద్ద జరిగిన పాపాలకు యూదా ఉత్తర రాజ్యానికి ఆపాదించకుండా దేవుడు దక్షిణ రాజ్యాన్ని తీర్పులోనికి తీసుకువస్తున్నాడు, తీర్పు దినమున యూదా యొక్క తిరుగుబాటు స్వభావం బయటపడి వారి పాపములకు ప్రతిఫలం ఇయ్యబడుతుంది" (Guenther, 134).

[11]అధ్యాయాల కూర్పు మానవునిచే చేయబడింది ఇది వాక్యం ఖచ్చిత అర్థానీయ్యదు, ఈ వాక్యన్ని 7వ అధ్యాయపు మొదటి మొదటవాక్యంగా ఇస్తున్న వాటిలో NIV మరియు NAB ఉన్నాయి.